# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

ఆదివారం 30, నవంబర్ 2025


## దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి



**✳ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ పట్టణం, నవంబర్ 29, ప్రభాతవార్త**

దివ్యాంగులకు అన్ని రంగాలలో ప్రోత్సాహకం అందించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు అందరూ ప్రోత్సాహకాన్ని అందిస్తూ, సమాజంలో భాగస్వామ్యం చేయాలన్నారు. గతంలో ఎంతోమంది దివ్యాంగులు పట్టుదలతో శ్రమించి వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని గుర్తు మిగతా 2లో..



## సాయుధ దళ పోలీసుల బాధ్యత ఎంతో కీలకం: ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :**

విధి నిర్వహణలో సాయుధ దళ పోలీసుల బాధ్యత ఎంతో కీలకమని జిల్లా ఎస్పీ నితికా పంత్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా సాయుధ పోలీస్ దళంను సందర్శించారు. ఈ సందర్భంగా హెడ్‌క్వార్టర్స్ ఆవరణలోని బెల్ ఆఫ్ ఆర్మ్స్, ఆర్మ్మరర్ వర్క్‌షాప్, అమ్యూనిషన్ డంప్, వివిధ స్టోర్స్, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం, హోం గార్డ్స్ ఆఫీస్, స్పెషల్ పార్టీ ఆఫీస్, షటిల్ కోర్ట్, మీటింగ్ హాల్, తదితర విభాగాలను పరిశీలించారు. బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లోని ఆయుధాల రికార్డులను నిరంతరం అప్‌డేట్ చేయాలని, పాత రికార్డులను భద్రపరచాలని, అమ్యూనిషన్ డంప్‌లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, అగ్నిభద్రత పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో నిర్ధారించుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంటీఓ (ఆర్.ఐ) అంజన్న, ఆర్ఎస్ఐ లవన్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా చర్యలు

**ఆసిఫాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 29 వరకు 41 మంది ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లకు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 41 ప్రీ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, పాఠశాలలకు వచ్చే విద్యార్థులను అంగన్వాడి కేంద్రాల కంటే మెరుగ్గా విద్య అందుతుందనే కలిగించాలని తెలిపారు. పిల్లలకు సిలబస్ లోని అంశాలతో పాటు మంచి విలువలు నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్**

**వాంకిడి, నవంబర్ 29, ప్రభాతవార్త:**

జర్నలిస్టుల సమస్యలతో ఆనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలో జర్నలిస్టుల మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

## తెగిస్తేనే వచ్చింది ఈ తెలంగాణ..

- కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు 16 ఏళ్లు
- దీక్షా దివస్‌లో జోగు రామన్న, అనిల్ జాదవ్ నివాళులు
- ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసిన బీఆర్ఎస్ నేతలు



**ఆదిలాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త**

తెగిస్తేనే వచ్చింది ఈ తెలంగాణ అని కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు 16 ఏళ్ల అని ఉద్యమ స్ఫూర్తిని బీఆర్ఎస్ నేతలు గుర్తు చేశారు. దీక్షాదివస్ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాల యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్నతో, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన త్యాగాలను ప్రతిబింబించే ఫోటో గ్యాలరీని వీక్షించిన ఇద్దరు నేతలు ఉద్యమ దశలను, రాష్ట్ర సాధన తర్వాత వచ్చిన మార్పులను పరిశీలించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి మిగతా 2లో..

## ప్రోత్సాహం లభిస్తే సింగరేణిలో కరాటే క్లబ్ నిర్వహిస్తా..



- ✮ సాహస కింగ్ అవార్డు గ్రహీత మాస్టర్ రమేష్ రాజా
- ✮ అద్భుత విన్యాసాలతో వండర్ బుక్ రికార్డ్స్‌లో చోటు

**మందమర్రి, నవంబర్ 29, ప్రభాతవార్త**



మందమర్రి ప్రాంతానికి చెందిన యువ మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు మాస్టర్ రమేష్ రాజా, ధైర్యానికి ప్రతిరూపంగా నిలిచిన వ్యక్తి. కర్రసాము, యోగాసనాలు, మార్షల్ ఆర్ట్స్ విభాగాల్లో చూపిన తన అద్భుత ప్రతిభతో సాహస కింగ్ అవార్డు పొందడంతో పాటు జాతీయ స్థాయిలో అనేక పురస్కారాలు అందుకున్నాడు. అతని సాహస యాత్రలో కీలక ఘట్టంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు పొందడం ప్రత్యేకంగా నిలిచింది. 2లో..



నామినేషన్ వేస్తున్న సర్పంచ్ అభ్యర్థిని జాదవ్ అరుణ్ జ్యోతి

# గ్రామపంచాయతీ సర్వతోముఖాభివృద్ధికి కృషి

*** లింగాపూర్ సర్పంచ్ అభ్యర్థిని జాదవ్ అరుణ్ జ్యోతి**

**లింగాపూర్, నవంబర్ 29, ప్రభాతవార్త :**

లింగాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థినిగా జాదవ్ అరుణ్ జ్యోతి శనివారం రోజు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు అని మహాత్ముడు తెలిపిన నినానుడికి గ్రామ పంచాయతీ అభివృద్దె ధ్యేయంగా గ్రామం కోసం మీ సేవకురాలిగా పని చేస్తానని పారదర్శక పాలన సమాన అభివృద్ధిగా పని చేస్తానని ఆమె అన్నారు. మీ నమ్మకమే నా బలంగా పని చేస్తానని పేర్కొన్నారు ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ప్రతి కుటుంబానికి మేలు చేసేలా గ్రామంలోనే ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానన్నారు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మీ ఆశీర్వాదమే నా గెలుపుకు లక్ష్యమని అన్నారు వాగ్దానాలే కాదు పనిచేసే నా సంకల్పమని ఈ ఒక్కసారి సర్పంచ్ గా నన్ను గెలిపించి ఆశీర్వదించండి గ్రామ అభివృద్యే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. విద్యావంతులు కావడంతో గ్రామంలోని ప్రతి సమస్యపై అవగాహన ఉన్న నాయకుడిగా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని, గ్రామ ప్రజల సమిష్టి కృషితో గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి గ్రామస్తుల సహాయంతో గ్రామపంచాయతీ అభివృద్ధిని చేస్తానని ఆమె అన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**(మొదటిపేజీ తరువాయి)**

ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రంలో బతుకులు మెరుగు పడతాయని తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యమ కాలంలోనూ, ఆ తర్వాత పదేళ్ల పాలనలోనూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైపోయాయని,ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో ప్రయాణించడం దారుణమన్నారు. అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 3 తేదీన హైదరాబాద్‌లోని సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్ చారి, రాధాకృష్ణ చారి, సినియర్ పాత్రికేయులు దుర్గం సునీల్, పాత్రికేయులు అల్లోజ రవీంద్ర చారి, విభుతి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెగిస్తేనే వచ్చింది ఈ తెలంగాణ..

**(మొదటిపేజీ తరువాయి)**

పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ 2009 నవంబర్ 29న కేసీఆర్ సచ్చుడో-తెలంగాణ వచ్చుడో నినాదంతో ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్షతోనే రాష్ట్ర సాధనకు దారి తెరచుకుందని, ఆ ప్రాణత్యాగ ప్రయత్నం లేకపోతే ఈ రోజు తెలంగాణ లేదన్నది నిజం" అని పేర్కొన్నారు. అతను మరో సందర్భంలో టిబీజేపీ, టికాంగ్రెస్ ఇవాళ మాట్లాడటానికి వచ్చిన అవకాశాలే కేసీఆర్ సృష్టించిన వాతావరణ ఫలితం కేసీఆర్ అప్పట్లో ఉద్యమాన్ని ప్రారంభించకపోయుంటే ఈ నాయకులను ఎవరూ గుర్తుపట్టేవారు కాదు" అని అన్నారు. అనిల్ జాదవ్ తన విద్యార్థి దశను గుర్తుచేసుకుంటూ 2001లో ఛలో ఢిల్లీ పిలుపు సందర్భంగా నెరడిగొండలో కేసీఆర్ చేతుల మీదుగా జెండా కార్యక్రమం నిర్వహించుకునే అవకాశం నాకు దక్కిందని నేను అప్పట్లో డిగ్రీ విద్యార్థిని" అని చెప్పారు.

## సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగులపై సమీక్ష సమావేశం

**- ఈఎస్ఐ పథకాలపై అవగాహన - అధికారుల వివరణ**

**మందమర్రి, నవంబర్ 29, ప్రభాతవార్త**

మందమరి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మందమర్రి ఏరియా ఎస్ఓటు జి ఎం జి.ఎల్. ప్రసాద్, బెల్లంపల్లి ఏరియా ఎస్ఓటు జి ఎం కె. రాజమల్లు, ఈ. కిరణ్ కుమార్ (బ్రాంచ్ మేనేజర్-ఈఎస్ఐ, గోదావరిఖని) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాంట్రాక్టర్లతో కలిసి ఉద్యోగుల సంక్షేమ అంశాలను విశదీకరించారు.ఈ సందర్భంగా ఈఎస్ఐ పథకాల ప్రయోజనాలపై ఈ. కిరణ్ కుమార్ వివరణ ఇచ్చారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఈ. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఈఎస్ఐలో నమోదు చేసుకున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు మరియు వారి కుటుంబాలకు అందించబడే ముఖ్యమైన ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా ఈఎస్ఐ ద్వారా లభించే ప్రయోజనాలు అనారోగ్య ప్రయోజనం, బీమా లాభాలు, ప్రసూతి ప్రయోజనం (మేటర్నిటీ బెనిఫిట్స్), సర్వసాధారణ వైద్య సేవలు, సూపర్ స్పెషాలిటీ చికిత్స ప్రయోజనం, లైఫ్‌టైమ్ పెన్షన్ పథకాలు, ఉద్యోగుల భద్రత, ఆరోగ్యం, భవిష్యత్ రక్షణలో ఈ పథకాలు కీలకమని ఆయన తెలిపారు. సమీక్ష సమావేశం ద్వారా కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఈఎస్ఐ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సలేంద్ర సత్యనారాయణ, అక్బర్ అలీ, డీజీఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సీనియర్ పి.ఓలు సందీప్, శంకర్, ఓదరు - ఈఎస్ఐ రామ్ నరేష్, ఏఐటియుసి నాయకులు సుదర్శన్, సి.వి. రమణ, ఇప్పకాయల లింగయ్య, గనుల సంక్షేమ అధికారులు, పలువురూ యూనియన్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

**(మొదటిపేజీ తరువాయి)**

చేశారు. ఇటీవలి అందుల క్రికెట్ ప్రపంచ కప్ భారత జట్టు గెలుచుకుందని ఉదాహరించారు. దివ్యాంగులంతా క్రీడలను తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని చెప్పారు. క్రీడల వల్ల ఉల్లాసం కలుగుతుందని వివరించారు. దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. తప్పకుండా డిఆర్ సి సమావేశాలు నిర్వహించి, సమస్యలను తెలుసుకుంటూ, తగు చర్యలు చేపడతామని తెలిపారు. దివ్యాంగులు తమ నైపుణ్యాలు పెంచుకొని, వివిధ రంగాలలో ప్రగతి సాధించాలని సూచించారు. జెండాను ఊపడం ద్వారా దివ్యాంగుల పరుగు పందెపు పోటీలను ప్రారంభించారు. పోటీలలో పాల్గొన్న వారిని అభినందించారు. దివ్యాంగులతో కలిసి చెస్, క్యారం బోర్డు ఆడారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీపీఆర్వో విష్ణువర్ధన్, సంక్షేమ శాఖ అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**సారంగాపూర్, నవంబర్ 29, ప్రభాతవార్త:**



మండలంలోని రెండవ విడత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అందుకు నిర్వాణ కేంద్రాలను శనివారం ఎమ్మార్వో సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీ శ్రీకాంత్ పరిశీలించారు. నేటి నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది తెలిపారు. దానికి కావలసినటువంటి 8 కేంద్రాలను ఏర్పాటు చేశారని, 8 కేంద్రాలలో సరి అయినటువంటి సౌకర్యాలు పరిశీలించినారు. అధికారులు సరియైన కాలంలో చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సుధాకర్ ప్రేమల తదితరులు పాల్గొన్నారు.

# ప్రోత్సాహం లభిస్తే సింగరేణిలో కరాటే క్లబ్ నిర్వహిస్తా..

**(మొదటిపేజీ తరువాయి)**

రమేష్ రాజా సాహసాలు సాధారణ సాహసాలు కావు. ప్రాణాలను పణంగా పెట్టి చేసే ప్రత్యేక విన్యాసాలు, వాటిలో ఉండే క్రమశిక్షణ, సరైన శిక్షణ, మానసిక దృఢత్వం నిజంగా విశేషం. చేతులపై బస్సులు, లారీలు పోనివ్వడం, కాళ్లపై నుంచి వ్యాన్లు, ట్రాక్టర్లు దాటించుకోవడం వంటి స్టంట్లు అతని ప్రతిభను దేశవ్యాప్తంగా గుర్తించేలా చేశాయి. అలాగే పొట్టపై 100 కేజీల బండరాయిని పగులగొట్టించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. అతని జిమ్నాస్టిక్స్, నాన్ చాక్ ఫైట్‌లు, వినూత్న కర్రసాము - కత్తిసాము ప్రయోగాలు ప్రతి ప్రదర్శనలో కొత్తదనాన్ని జోడించాయి.

**సాహస క్రీడలతో యువతకు ప్రేరణ**

రమేష్ రాజా వ్యక్తిగత విజయాలతో పాటు సమాజానికి ఉపయోగపడే లక్ష్యంతో ముందుకు సాగడం ప్రత్యేకమైన విషయం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతలో ధైర్యం, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ అనే విలువలు పెంపొందించాలి అనేది అతని ఆశయం. ఆయన శిక్షణ పొందిన చిన్నారులు, యువకులు అనేక క్రీడా కార్యక్రమాల్లో మంచి ఫలితాలు సాధించడం ఆయన శిక్షణ స్థాయిని తెలియజేస్తుంది. సాహస క్రీడల్లో పుంజుకుంటున్న యువతకు ప్రేరణగా నిలుస్తూ "సంకల్పం ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదు" అని తన జీవన విధానంతో చూపిస్తున్నాడు.



* తన ప్రతిభను మరింత విస్తరించి, మరింత మంది యువతను మార్షల్ ఆర్ట్స్ వైపు దారి చూపాలనే లక్ష్యంతో రమేష్ రాజా సింగరేణి ప్రాంతంలో ఒక అద్భుతమైన కరాటే మరియు మార్షల్ ఆర్ట్స్ క్లబ్ ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు. సరైన ప్రోత్సాహం, ఆర్థిక సహకారం లభిస్తే ఈ ప్రాంతం నుంచి కూడా జాతీయ - అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లు తయారవుతారని ఆయన నమ్మకం.

**మందమర్రి గర్వకారణం - యువ యోధుడు**

ధైర్యం, సంకల్ప బలం, క్రమశిక్షణ.. ఇవన్నింటినీ ఒకే వ్యక్తిలో కలిపితే అది రమేజ్ రాజానే. మందమర్రి పట్టణం నుంచి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆయన ప్రయాణం సాధారణం కాదు. సవాళ్లు, ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు ఎదురైనా వెనకడుగు వేయకుండా పోరాడి సాధించిన విజయాలు నేటి తరం యువతకు ఆదర్శం. అతని సాహసాలు కేవలం విన్యాసాలు మాత్రమే కాదు పట్టుదల అంటే ఏమిటి? అనే ప్రశ్నకు ప్రత్యక్ష సమాధానం.పేదరికం.. ఆర్థిక ఇబ్బందులు.. కుటుంబ బాధ్యతలు ఏదీ అతని అడుగులకు అడ్డు కాలేదు. కరాటే, కిక్ బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, నాన్ చాక్ ఫైట్, కర్రసాము, కత్తిసాము వంటి అనేక విభాగాల్లో రమేష్ రాజా చూపిన ప్రతిభ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.అతని ప్రతిభకు గుర్తింపుగా ఖగసాహస కింగ్ అవార్డుగ, మరియు అనేక జాతీయ - అంతర్జాతీయ పురస్కారాలు వరుసగా లభించాయి.అంతేకాదు, అతని అద్భుత స్టంట్లు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కూడా చోటు దక్కించుకున్నాయి.





# కాంగ్రెస్ చెర నుంచి తెలంగాణ తల్లిని విడిపించాలి

**- బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**ఆసిఫాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ చెర నుండి తెలంగాణ తల్లిని విడిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. దీక్ష దివస్ లో భాగంగా శనివారం జిల్లా కేంద్రాల్లోని పార్టీ జిల్లా కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన పూర్తి అద్వాన్నంగా ఉందని విమర్శించారు. ఎంతో పోరాటం చేసి కేసీఆర్ తీసుకువచ్చిన తెలంగాణలో 9 సంవత్సరాలలో మెడికల్ కళాశాలలు, వెయ్యి గురుకులాలు, కొత్త జిల్లాలు ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలోనే అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండు సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలన వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ 9 సంవత్సరాల పాలనలో జిల్లాలో 4000 కోట్ల అభివృద్ధి పనులు చేశామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ముందుకు సాగిన కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు ఆ మూడింటిని కూడా సాధించుకున్నట్లు వివరించారు. కరెంటు కోతలు లేని రాష్ట్రంగా తాము రూపొందిస్తే కరెంటు లేని రాష్ట్రంగా కాంగ్రెస్ తీర్చిదిద్దిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ కెసిఆర్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించారని దాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమని జోస్యం చెప్పారు. పార్టీ అధికారంలో లేకున్నప్పటికీ జిల్లాలో ఒక్క కార్యకర్త కూడా పార్టీని వీడకపోవడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, పార్టీ జిల్లా నాయకులు మరుసుకోల సరస్వతి, బుర్స పోచయ్య, కొంగ సత్యనారాయణ, గంధం శ్రీనివాస్ సంజీవ్, బాపురావు, శ్రీధర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.



కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు



మాట్లాడుతున్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



## బిఆర్ఎస్ నాయకుల పాలాభిషేకం..

**రామకృష్ణాపూర్, నవంబర్ 29, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక మలుపు తీసుకొచ్చిన తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో నినాదంతో చేపట్టిన దీక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని క్యాతనపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి జెండా ఎగరవేశారు. పార్టీ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్ మాట్లాడుతూ, కేసీఆర్ చేపట్టిన ఆ దీక్ష తెలంగాణ సబ్బండ వర్గాలను కదిలించిందని, లక్షలాది మంది ఆశలకు దీపస్తంభమైందని తెలిపారు. ఆ దీక్షే తెలంగాణ రాష్ట్ర సాధనకు మూలమైందని, నేటి తెలంగాణ అభివృద్ధికి పునాది వేసిందని పేర్కొన్నారు. కేసీఆర్ సంకల్ప బలం, దూరదృష్టికి ఆ రోజు చారిత్రక సాక్ష్యమని అభివర్ణించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రెవెల్లి ఓదెలు, సీనియర్ నాయకులు గడ్డం రాజు, జక్కనబోయిన కుమార్, ఆత్మకూరి మహేందర్, నందిపేట సదానందం, వేముల వెంకటేష్, పైతర్ ఓదెలు, చంద్ర మొగిలి, యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, చంద్ర కిరణ్, కొండ కుమార్, పిల్లి సతీష్, దబ్బేటి సంతోష్, కర్ణాకర్, రమేశ్ రెడ్డి, బత్తుల నరేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## దీక్ష దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు..

**మంచిర్యాల, నవంబర్ 29, ప్రభాతవార్త**

స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం నవంబర్ 29 రోజు (దీక్ష దివస్)పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు చెన్నూర్ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్, బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి మూడు నియోజకవర్గాల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2న దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు

**- మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**

**నస్పూర్, నవంబర్ 29, ప్రభాతవార్త**



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 2వ తేదీన జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ (18 సంవత్సరాల లోపు బాల బాలికలకు వేరువేరుగా), సీనియర్స్ (18 సంవత్సరాల నుండి 54 సంవత్సరాల వరకు మహిళలు, పురుషులకు వేరువేరుగా) విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాటల పోటీలలో పాల్గొనదలచిన దివ్యాంగులు సదరం / యుడిఐడి, ఆధార్ కార్డులను తీసుకొని డిసెంబర్ 2వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరుకావాలని, మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అంధులకు రన్నింగ్, షార్ట్ పుట్, చెస్, బధిరులకు రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో, శారీరక దివ్యాంగులకు షార్ట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, బుద్ధి మాంద్యం దివ్యాంగులకు రన్నింగ్, షార్ట్ పుట్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా పీఎం శ్రీ ఆటల పోటీలు

**మంచిర్యాల, నవంబర్ 29, ప్రభాతవార్త**

శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ మంచిర్యాల సౌజన్యంతో పీఎం శ్రీ ఆటల పోటీలు ప్రారంభం అయ్యాయి. బాలబాలికలకు కబడ్డీ వాలీబాల్, జిల్లా స్థాయి టోర్నమెంట్ సెలక్షన్స్ జరిగాయి. ఈ పోటీలకు జిల్లా నుండి 400 క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలు నందు బాలులలో, టిజీఆర్జెసి, బెల్లంపల్లి మొదటి ప్రైజ్ మంచిర్యాల మోడల్ స్కూల్ రెండో ప్రైజ్, కాగా బాలికలలో మంచిర్యాల మోడల్ స్కూల్ మొదటి ప్రైజ్, కోటపల్లి మోడల్ స్కూల్ రెండవ ప్రైజ్, వాలీబాల్ బాలికలలో లక్షెట్టిపేట టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ మొదటి ప్రైస్ కాగా మంచిర్యాల మోడల్ స్కూల్ రెండో ప్రైస్ సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా, ఎంఈఓ మాళవి లత, సత్యనారాయణ మూర్తి, యెస్ ఓ,విజయలక్ష్మి యెస్ ఓ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బుచ్చన్న, మంచిర్యాల ఎస్జిఎఫ్ సెక్రటరి ఎండి యాకూబ్, మాజి ఎస్జిఎఫ్ సెక్రటరీ ఫణి రాజా,పోటీల ఆర్గనైజర్ సుదీప్ కుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు సూరం రవి,సుదర్శన్, నందం శ్రీనివాస్, మారయ్య,జంపాల రమేష్, సంతోష్, పద్మ, స్రవంతి, రాజయ్య, చిన్నక్క,జిల్లా నలుమూలల నుండి పి ఈ టి, పిడిలు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్న అధికారులు, క్రీడాకారులు, పీడీలు



పాఠశాలలో పాల్గొన్న చిన్నారులు గ్రాండ్ పేరెంట్స్

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల, నవంబర్ 29, ప్రభాతవార్త**

సామాజిక వారోత్సవాల కింద శనివారం శ్రీ చైతన్య పాఠశాల మంచిర్యాల లక్ష్మీనగర్ బ్రాంచ్‌లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే జరుపుకున్నారు. దాదాపు 50 మంది గ్రాండ్ పెరెంట్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పాఠశాల యాజమాన్యం నిర్వహించిన ఆటలలో పాల్గొన్నారు. నేటి సమాజంలో అమ్మమ్మ తాతల ప్రాముఖ్యతని కొద్ది మంది గ్రాండ్ పెరెంట్లు వారి వారి మాటల్లో చెప్పుకుంటూ మురిసిపోయారు. విద్యార్థులందరూ సంబంధాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, పిల్లలు మెరుగైన జీవితం కోసం వారి గ్రాండ్ పేరెంట్స్‌తో జీవితాన్ని గడపాలని, ప్రిన్సిపాల్ అయూబ్ తన ప్రసంగంలో తెలియజేశారు. అనంతరం అనంతరం ప్రిన్సిపాల్ అయూబ్, ఇంచార్జ్ అనగమత విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ పేరెంట్స్, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఐటీయూ రాష్ట్ర 5వ మహాసభలు జయప్రదం చేయండి

## పోస్టర్లు విడుదల చేసిన దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి

**మంచిర్యాల, నవంబర్ 29, ప్రభాతవార్త**

హాజీపూర్ మండలం గుడిపేట బేవరేజాస్ గోదాం వద్ద శనివారం సీఐటీయు ఆధ్వర్యంలో డిసెంబర్ 7,8,9 వ తేదీలలో జరుగుతున్న సీఐటయు రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కరమే ద్యేయంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సీ ఐ టీ య యూ అ ని , కేం ద్ర ం లో నరేంద్రమోడీ బీజేపీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ ను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దానికి సహకరించడం చాలా దారుణంఅని, బ్రిటిష్ కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను రద్దు చేస్తూ, కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విదంగా ఈ చట్టాలను తెచ్చారని, ఈ చట్టాలు అమలు జరిపి కార్మికులను బానిసలుగా మార్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని, దేశంలో, రాష్ట్రంలో


సమావేశంలో పోస్టర్ విడుదల చేస్తున్న సీఐటీయు నాయకులు

ప్రభుత్వానికి అధిక ఆదాయం తీసుకొచ్చే హమాలీ కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారిందని ,ప్రభుత్వం వేట్టి చాకిరీ చేయించుకుంటూ కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తుందని, హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని, అర్హులైన నిరుపేద కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన పోరాటాలను, భవిష్యత్తు కార్యచరణను ఈ రాష్ట్ర మహాసభలలో చర్చించుకోవడం జరుగుతుందని, అని తెలిపారు. డిసెంబర్ 7వ తేదీన మెదక్ పట్టణంలో జరిగే ర్యాలీ ప్రదర్శన, బహిరంగ సభలో అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, హమాలీ యూనియన్ అధ్యక్షులు, కోశాధికారి మహేందర్, ఉపాధ్యక్షులు మిట్ట మల్లేష్, సహాయ కార్యదర్శులు బి. సుధాకర్ మేస్రి శంకర్ సభ్యులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## లక్షెట్టిపేటలో జోరుగా నామినేషన్ల దాఖలు

**లక్షెట్టిపేట, నవంబర్ 29, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో లక్షెట్టిపేట మండలంలో నామినేషన్లు జోరుగా సాగుతున్నాయి. నామినేషన్ల దాఖలకు శనివారం చివరి రోజు కావడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటుచేసిన నామినేషన్ల కేంద్రాలకు ఆశావహులు వారి మద్దతుదారులతో భారీగా తరలి వచ్చారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో తగరపు స్వరూప తమ నాయకులతో కలిసి నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. అలాగే వివిధ గ్రామాలలో కూడా ఉత్సాహంతో యువత ముందుకు వస్తూ అనంతరం ఆర్వోలకు వారు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. సర్పంచ్, వార్డు స్థానాలకు ఎక్కువగా నామినేషన్లు దాఖలవుతున్నాయి. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సర్పంచ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నియామకం

**వేమనపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త**

రెండవ సాధారణ గ్రామ సర్పంచ్ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా వేమనపల్లి మండలం ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన నాలుగు క్లస్టర్లకు రిటర్నింగ్ అధికారులను నియమించారు. జిల్లెడ క్లస్టర్ జీపీలకు బి. గిరిధర్ రెడ్డి, డి. మల్లేష్, వేమనపల్లి క్లస్టర్ జీపీలకు జి. పవన్ కుమార్, పి. రాజశేఖర్, గొర్లపల్లి క్లస్టర్ జీపీలకు డి.హరీష్, విలాస్ జాదవ్, నీల్వాయి క్లస్టర్ జీపీలకు బి. శ్రీధర్ రెడ్డి, చల్ల జ్ఞానేశ్వర్, బి.రాములు, పి.స్వర్ణకుమారి అధికారులుగా నియమించారు.

## బాధిత కుటుంబానికి 50 లక్షల బీమా అందజేత


**మంచిర్యాల, నవంబర్ 29, ప్రభాతవార్త**

మంచిర్యాల కార్పొరేషన్‌లోని గౌతమి నగర్‌కు చెందిన చింతల రాజేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, వారి కుటుంబానికి బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 50 లక్షల రూపాయలు నామిని కూతురు చింతల అక్షయకి అందజేశారు. ఈ సందర్భంగా బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ 2 అసిస్టెంట్ మేనేజర్ చింతపువ్వ సదానందం మాట్లాడుతూ బజాజ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎంతోమంది కుటుంబాలకు ఆదుకుంటుందని, కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడుతుందని, పాలసీ చేసిన ప్రతి కుటుంబాలకు అన్ని పరిస్థితులలో అండగా ఉంటు, ఆర్థిక భరోసాను ఇస్తుందని తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు భిక్ష వితరణ చేసిన రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల, నవంబర్ 29, ప్రభాతవార్త**

శనివారం రోజు మంచిర్యాల పట్టణం హైటెక్ సిటీ గ్రౌండ్‌లో బిజెపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కన్నె స్వామి రఘునాథ్ వెరబెల్లి, కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వాములకు మరియు భక్తులు అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఈ అన్న ప్రసాద వితరణలో 2500 మందికి పైగా అయ్యప్ప స్వాములు మరియు భక్తులు అన్న ప్రదానం స్వీకరించడం జరిగింది. అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు మంచిర్యాల జిల్లా ప్రజల పై ఉండాలని అందరూ ఆరోగ్యంగా ఐశ్వర్యంగా ఉండాలని రఘునాథ్ గారు స్వామి వారిని వేడుకున్నారు.


స్వాములకు భిక్ష వితరణ చేస్తున్న రఘునాథ వెరబెల్లి



## క్రీడా పోటీలతోనే విద్యార్థుల్లో క్రమశిక్షణ అభివృద్ధి చెందుతుంది

### - జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య

**బెల్లంపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త**

విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారానే క్రమశిక్షణ వారిలో పెరుగుతుందని మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య అన్నారు. శుక్రవారం రోజున సాయంత్రం బెల్లంపల్లి పట్టణంలోని సివోఈ పీఎం శ్రీ మంచిర్యాల జిల్లాస్థాయి అథ్లెటిక్స్ వాలీబాల్, ఇతర క్రీడా పోటీలను డీఈవో జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీవోఈ పాఠశాలలో ఈ పోటీలు జరగడం గొప్ప విషయమన్నారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపు, ఓటములను స్పూర్తిగా తీసుకొని గెలుపు కోసం పోటీ పడాలని పిలుపునిచ్చారు. బెల్లంపల్లి పట్టణం క్రీడాకారులకు క్రీడాభిమానులకు పుట్టినిల్లు అని పేర్కొన్నారు. ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ అచల్ విజయసాగర్ నాయకత్వం వహించారు. జిల్లాలోని 25 పీఎం శ్రీ పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోచయ్య, వామన్ పిఈటి ముచ్చుకుర్తి రాజశేఖర్, పిఈటి వ్యాయామ ఉపాధ్యాయులు బండి రవి, మారయ్య, ఫణి రాజా సుదర్శన్, పద్మ, చాంద్ పాషా సుదీప్, రాజన్న, ప్రవీణ్ తదితర వ్యాయామ ఉపాధ్యాయులు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ ఎండీ యాకూబ్, పీఎం శ్రీ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, ఎస్ ఓ విజయలక్ష్మి, సీవోఈ పాఠశాల పీఈటీలు అల్లూరి వామన్ పుచ్చకుర్తి, రాజశేఖర్ ఫిజికల్ డైరెక్టర్లు బండి రవి, ఫణి రాజా,మారయ్య, పద్మ, సుదర్శన్, ఎండి చాంద్ పాషా, సుదీర్ రాజన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు 2025 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించు వివరాలను పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## నామినేషన్ కేంద్రాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

### - ఎంపిడిఓ సత్యనారాయణ

**జైపూర్, నవంబర్ 29, ప్రభాతవార్త**

నామినేషన్ కేంద్రాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ఎంపిడిఓ గుర్రం సత్య నారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ వనజారెడ్డి, సీఐ నవీన్, ఎస్ఐ శ్రీధర్, ఎంపిఓ బాపు రావులతో కలిసి సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక కోసం పంచాయతీ కార్యదర్శులు, జిపిఓ, ఇతర సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. నామినేషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రజలకు నామినేషన్ కేంద్రాల గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు ఉండేటట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ సంతోష్, పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలు సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎం.పి.డి.ఓ సత్య నారాయణ

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా సోమవారం ప్రజావాణి రద్దు

### - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ పట్టణం, నవంబర్ 29, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో వచ్చే సోమవారం కలెక్టరేట్‌లో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమావళి కొనసాగుతున్నంత వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని, కోడ్ ముగిసిన వెంటనే ప్రజావాణిని తిరిగి యథావిధిగా ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా ఆమె ఆ ప్రకటనలో సూచించారు.

# పల్లె ప్రజలకు భరోసా..

# డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

* ప్రధాని ఆశయ సాధనకు కృషి..
* క్షేత్రస్థాయిలో బీజేపీ బలోపేతానికి విశేషకృషి...
* కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య పేరుతో సేవా కార్యక్రమాలు...
* తొమ్మిది వేలకు పైగా పేద ప్రజలకు కంటి శస్త్రచికిత్సలు
* వృత్తి వైద్యం.. ప్రవృత్తి వ్యవసాయం..
* విద్యావైద్యం, ఉపాధి కల్పన, ఆధ్యాత్మిక చింతన, పర్యావరణ పరిరక్షణ సాధనే ప్రధాన లక్ష్యం...
* ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్



కాగజ్‌నగర్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణం కేంద్రంలోని కిమ్స్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మారుమూల పల్లెల నుంచి వచ్చే ప్రజలకు, పేద ప్రజలకు నేనున్నాను అని భరోసా కల్పిస్తున్నారు. తల్లి తండ్రి అయిన కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ పేరుతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న సిర్పూర్ నియోజకవర్గంలోని మారుమూల మండలాల నుంచి గర్భిణీలు ప్రసవం కోసం కిమ్స్ ఆసుపత్రికి వస్తూ ఉంటారు. గ్రామీణ ప్రాంతాల గర్భిణీ ఆడపడుచులకు అండగా నిలుస్తూ తక్కువ ఖర్చులో వైద్య సేవలను అందిస్తున్నారు. చిన్నప్పుడే అమ్మను కోల్పోయి కష్టాలను ఎదుర్కొంటూ ప్రభుత్వ కళాశాలలో చదువుకొని మెడికల్ సీట్ సాధించారు. తదనంతరం మాతృభూమిపై ప్రేమతో మారుమూల ప్రాంతాల ప్రజలకు సేవలు చేయాలనే దృక్పథంతో 2006 సంవత్సరంలో గైనకాలజిస్ట్ ఆసుపత్రిని ప్రారంభించారు. డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ భాగస్వామి డాక్టర్ అనిత ఇద్దరు కలిసి గైనకాలజిస్ట్‌గా మారూముల ప్రాంతాల నుంచి వచ్చే గర్భిణి ఆడపడుచులకు సేవలు అందిస్తున్నారు.



## పర్యావరణ పరిరక్షణ..

గ్లోబలైజేషన్ జరుగుతున్న క్రమంలో తమవంతుగా కొంతమేర గ్లోబల్ వార్మింగ్ నిర్మూలించడానికి గాను మొక్కలను నాటడం, ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేయడం జరిగిందన్నారు. తమకు ఉన్న 50 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో 47 ఎకరాల పామ్ ఆయిల్ తోటను పెట్టడం జరిగింది అన్నారు. ఈ తోట వల్ల ప్రకృతికి ఎంతో మేలు జరుగుతుంది. నూనెలో దేశం స్వయం సమృద్ధి సాధించడం జరుగుతుంది. అలాగే వ్యవసాయ క్షేత్రంలో 3600 మొక్కలను సైతం నాటించడం జరిగిందన్నారు.

## రాజకీయ ప్రస్థానం..

పేద ప్రజలకు మరింత సేవ చేయాలననే దృక్పథంతో రాజకీయాల్లోకి అరంగేట్రం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తిగా రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 2017 సంవత్సరంలో బిజెపి పార్టీలో చేరారు. తదానంతరం 2018 సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. తదానంతరం 2022 సంవత్సరం నుండి 25 వరకు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షునిగా సేవలు అందించారు. ప్రస్తుతం బిజెపిలో సీనియర్ పార్టీ నాయకులుగా కొనసాగుతున్నారు. నరేంద్ర మోడీ ఆశయ సాధనకు సాయ శక్తుల కృషి చేస్తానని బిజెపి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం కోసం నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించడంలో డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాత్ర గణనీయం పేద ప్రజలకు మరింత అండగా నిలిచి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుందాం.

## అందుబాటులో వైద్యం..



మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతి పేదవాడికి నేనున్నాను అని భరోసా ఇచ్చి అందుబాటులోకి వైద్యం సమకూర్చడం గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి వైద్య శిబిరాలు నిర్వహించడం. అమ్మానాన్న పేరు మీద 9వేలకు పైగా ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేయించడం జరిగింది అన్నారు. ప్రతి మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం. ఉచితంగా టెస్టులు చేయడం. శిబిరానికి వచ్చే వారికి సదుపాయాలు కల్పించడం తదితర సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.



## ఉపాధి కల్పన..



స్వయంగా ఆసుపత్రి స్థాపించి ఆసుపత్రిలో సిబ్బందిల నియామకం చేపట్టడం, మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం తద్వారా మహిళల స్వీయ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుంది.

## ఆధ్యాత్మిక చింతన

హిందూ సాంస్కృతిక సంప్రదాయాలను, సనాతన ధర్మమును సంరక్షించడానికి తమ వంతుగా విశేష కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం గణేష్ చవితి పండుగకు మట్టి వినాయక విగ్రహాల ప్రతిమలను ఉచితంగా అందిస్తున్నారు. గ్రామాల నుండి వచ్చే వారికి దైవభక్తి పరంగా దేవాలయాలకు విరాళాలు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.

## పేద విద్యార్థులకు చేయూత..



తండ్రి కొత్తపల్లి చంద్రయ్య ఉపాధ్యాయులు కావడంతో వారు పని చేసిన పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు చేయూతనివ్వడం పాఠశాలలో టాయిలెట్, బెంచీలు, కుర్చీలు, ఆర్వో ప్లాంట్ స్థాపించడం పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు.



# నిఘా వ్యవస్థను మరింత విస్తరిస్తాం

**- కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్ - ప్రజల భద్రత, నిఘా వ్యవస్థను బలోపేతంలో భాగంగా సీసీ కెమెరాల విరాళం**

**- సిర్పూర్ పేపర్ మిల్లు జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి - కాగజ్‌నగర్ పోలీసుల శాఖకు 20 సీసీటీవి కెమెరాలు అందజేత**



డీఎస్పీ వహీదుద్దీన్‌కు సీసీ కెమెరాలు అందజేస్తున్న ఎస్పీయం జీఎం ఎంఎస్ గిరి

**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 29, ప్రభాతవార్త**

ప్రజల భద్రత, నిఘా వ్యవస్థను బలోపేతం చేయడం భాగంగా తమవంతు సీసీటీవీ కెమెరాలు విరాళంగా అందజేసినట్లు సిర్పూర్ పేపర్ మిల్లు జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్‌అండ్‌ఐఆర్) ఎంఎస్ గిరి అన్నారు. శనివారం సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ (ఎస్పీయం) తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమం ద్వారా 20 సీసీటీవీ కెమెరాలను కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీయం పేపర్ మిల్లు జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి మాట్లాడుతూ ప్రజల భద్రత, నిఘా వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా సమాజ సంక్షేమం, ప్రజల భద్రత పట్ల సంస్థకు ఉన్న నిబద్ధతలో భాగంగానే ఈ సహాయం అందించినట్లు తెలిపారు. మెరుగైన నిఘా వ్యవస్థలు నేర నిరోధక చర్యలకు, ప్రజల భద్రతకు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. సీసీటీవీ కెమెరాలు విరాళంగా అందజేసిన సిర్పూర్ పేపర్ మిల్స్‌కు డీఎస్పీ వహీదుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ సీసీటీవీ కెమెరాలు ట్రాఫిక్ పర్యవేక్షణ, పోలీసులు నిర్వహించే రోజు వారీ కార్యకలాపాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందన సామర్థ్యాన్ని మరింతగా పెంచుతాయని పేర్కొన్నారు. విరాళంగా ఇచ్చిన కెమెరాలను కాగజ్‌నగర్ పట్టణం, గ్రామీణ పరిమితిలోని కీలక ప్రదేశాల్లో ఏర్పాటు చేసి నిఘా నెట్‌వర్క్‌ను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, రూరల్ సీఐ కుమారస్వామి, డీజీఎం-ఐటి వి.ఎన్. ఠాకూర్, సీఎస్ఆర్ అసిస్టెంట్ మేనేజర్ రేవతి, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు



బాల్య వివాహాల చట్టంపై అవగాహన కల్పిస్తున్నాం కోఆర్డినేటర్ సౌజన్య

## బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా నేరం

**తాండూర్, నవంబర్ 29, ప్రభాతవార్త :**

బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరమని మంచిర్యాల జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ సౌజన్య అన్నారు. మండలంలోని ఐసిడిఎస్ మాదారం సెక్టర్ లో శనివారం బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. బాల్య వివాహం జరిగితే రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా వంటి శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. బాల్య వివాహాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్స్ 1098, 181, 100 సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సభ్యురాలు విజయ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులను సన్మానిస్తున్న అధికారులు, కార్మిక సంఘం నాయకులు

## ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు సన్మానం

**తాండూర్ నవంబర్ 29 ప్రభాతవార్త :**

కైరిగూడ ఓసీపీలో పని చేసి శనివారం పదవి విరమణ చేసిన సీనియర్ హెడ్ ఓవర్ మెన్ బండి రవీందర్, సీనియర్ మైనింగ్ సర్దార్, మోడల్ సత్యనారాయణ దంపతులను శనివారం ఓసిపి అధికారులు, నాయకులు, కార్మికులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడుతూ సింగరేణి గనుల్లో సుదీర్ఘ కాలంపాటు పని చేసి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు తమ శేష జీవితాన్ని ఆయువు ఆరోగ్యాలు, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఓసిపి పిఓ మచ్చగిరి నరేందర్, గని మేనేజర్, శంకర్ రక్షణ అధికారి గౌతమ్ రాజేశ్వర్ రెడ్డి, వెల్ఫేర్ ఆఫీసర్ రజని కుమార్, గోలేటి బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, ఉపాధ్యక్షులు బయ్యు మొగిలి, ఓసిపి ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, నాయకులు శేషశైనా రావు, రాజేష్, కిరణ్ బాబు చంద్రశేఖర్, ఓదెలు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**చింతలమానేపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త :**

మండలంలోని కర్జవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చౌదరి నారాయణ, చౌదరి లక్ష్మినారాయణ, డోకే లక్మాజీ, గోగుల గణపతి, టెకం బాణయ్య, గోమాసీఆశోక్, కుమ్మరి బీజ్జు, దుర్గం బాబురావు, మోలాకౌర్ శంకర్, ఇస్తారి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్

## ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన కార్మికులకు సన్మానం

**నస్పూర్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో పూర్తి సర్వీస్ కాలం విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందిన పలువురు ఉద్యోగులను ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు నేతృత్వంలో శ్రీరాంపూర్ ఏరియాలో గనులు, విభాగాలలో పదవి విరమణ పొందిన ఉద్యోగులను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీట్ బాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి నాయకులు మాట్లాడూతూ, పదవి విరమణ పొందిన ఉద్యోగులతో సుదీర్ఘ కాలం ఉన్న అనుబంధాన్ని, అనుభవాలను, పరస్పర సహకారాలను, స్నేహబంధాలను గుర్తు చేసుకున్నారు. సంస్థ అభివృద్ధిలో వారు పోషించిన పాత్రను ప్రశంసించారు. పదవి విరమణ అనంతరం జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షింశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి కేంద్ర నాయకులు, బ్రాంచ్ నాయకులు, పిట్ కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తిర్యానిలో జోరుగా పత్తి దళారుల దందా

**తిర్యాని, నవంబర్29, ప్రభాతవార్త;**

తిర్యాని మండలంలో తిర్యానిలో జోరుగా పత్తి దళారుల దందా కొనసాగుతున్న సంబంధిత అధికారులెవరూ పట్టించుకోవడం లేదని మండలంలో సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ట్రేడ్ లైసెన్స్ లేకుండానే కొందరు దళారులు ఇష్టారాజ్యంగా పత్తి కొనుగోలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సంవత్సరం వరుస వర్షాల కారణంగా భారీ నష్టాల్లో ఉన్న పత్తి రైతులకు దళారి వ్యవస్థ మరింతగా ఇబ్బందులు పెడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పండించిన పంటను నష్టపోకుండా అమ్ముకోవడానికి రైతులకు సరైన ప్రత్యామ్నాయాలు లేకపోవడంతో బలవంతంగా దళారుల చేతిలో పంట పెట్టాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. సాంకేతిక పరిజ్ఞానంలో వెనుకబడి ఉన్న గిరిజన రైతులను లక్ష్యంగా చేసుకున్న దళారులు, ఆన్‌లైన్‌లో అప్లై చేస్తాం అనే పేరుతో పత్తిని తమకే అమ్మాలని ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఇంకొందరు సీసీఐ కంటే ఎక్కువ ధర ఇస్తామని నమ్మబలికి, పంట లోడింగ్ తర్వాత డబ్బుల విషయంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పత్తి దళారుల దందాను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.



యూనిటీ మార్చ్ లో పాల్గొన్న జిల్లా బీజేవైఎం నాయకులు

## యూనిటీ మార్చ్‌లో బీజేవైఎం జిల్లా నాయకులు

**తాండూర్, నవంబర్ 29, ప్రభాతవార్త :**

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలలో భాగంగా హైదరాబాద్ నుంచి శనివారం ప్రారంభమైన యూనిటీ మార్చ్ లో మంచిర్యాల జిల్లాకు చెందిన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గుజరాత్ సర్దార్ పటేల్ యూనిటీ విగ్రహం వరకు యూనిటి మార్చ్ కొనసాగుతుందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎంపిక చేసిన ప్రతినిధులు మాత్రమే పాల్గొంటారని తెలిపారు. దేశానికి సర్దార్ పటేల్ చేసినటువంటి సేవలను ఈ సంవత్సరం మొత్తం కూడా ప్రజలకు తెలిసే విధంగా భారత ప్రభుత్వము కార్యచరణ రూపొందించిందన్నారు

## నేడే నామినేషన్ల స్వీకరణ

**పెంచికల్ పేట్, నవంబర్ 29, ప్రభాతవార్త :**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో పెంచికల్ పేట్ మండలంలో నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని శనివారం సహాయ జిల్లా ఎన్నికల అధికారి ఆల్బర్ట్ తెలిపారు. పలు నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు అవసరమైన మొత్తం సామాగ్రిని సంబధిత రిటర్నింగ్ అధికారులకు పంపిణి చేశామన్నారు. నవంబర్ 30వ తేదీ నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు మూడు రోజులపాటు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు తీసుకోబడతాయని వెల్లడించారు. డిసెంబర్ 3వ తేదీన పరిశీలన ఉంటుందన్నారు. మండల పరిధిలో దర్గాపల్లి, పొతేపల్లి, బొంబాయి గూడా, గ్రామాలకు చెడ్వాయిలో, పెంచికల్ పేట్, అగర్ గూడా గ్రామాలకి ఎల్కపల్లిలో, ఎల్లూర్, కొండపల్లి, గ్రామాలకి లోడ్ పల్లి లో, మురళీగూడ, గ్రామానికి కమ్మర్గం లో మొత్తం నాలుగు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రెండో విడత నామినేషన్ల ప్రక్రియకు సర్వం సిద్ధం

## మూడు, నాలుగు పంచాయతీలను కలిపి ఓ క్లస్టర్ ఏర్పాటు - నేటి నుంచి క్లస్టర్లలో నామినేషన్లు స్వీకరణ

**తాండూర్, నవంబర్ 29, ప్రభాతవార్త :**

బెల్లంపల్లి డివిజన్ పరిధిలోని ఏడు మండలాల్లో రెండో విడత నామినేషన్ల దాఖలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. రెండో విడతలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని తాండూర్, బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, కాసిపేట, నెన్నెల, వేమనపల్లి మండలలోని 114 గ్రామ పంచాయతీలు, 996 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగునున్నాయి. ఇందుకోసంమూడు నుంచి నాలుగు పంచాయతీలను కలిపి ఓ క్లస్టర్ ను ఏర్పాటు చేశారు. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 2 ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లస్టర్లలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారులు సర్పంచ్, వార్డు స్థానాలలో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. డిసెంబర్ 2న సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల స్వీకరణ ముగుస్తుంది. 3న నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు. 4న అభ్యర్థుల నామినేషన్ పరిశీలన, 5న అభ్యంతరలపై పరిష్కారం. 6న మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ, అనంతరం సర్పంచ్, వార్డు స్థానాలలో పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా అధికారులు ప్రకటిస్తారు. 14న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. లెక్కింపు పూర్తి కాగానే ఫలితాలు ప్రకటించనున్నారు. ఎన్నికలు పార్టీలకురహితంగా, బ్యాలెట్ పద్ధతిలో జరుగుతాయి. తాండూర్ మండలంలో నాలుగు క్లస్టర్లు ఏర్పాటు....తాండూర్ మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉండగా, నాలుగు క్లస్టర్లను అధికారులు ఏర్పాటు చేశారు. అచ్చలాపూర్ క్లస్టర్ లో అచ్చలాపూర్, గోపాల్ నగర్, రేచిని, కిష్టంపేట క్లస్టర్లో కిష్టంపేట, రాజీవ్ నగర్, చౌటపల్లి, బోయపల్లి, తాండూర్ క్లస్టర్ లో తాండూర్, కాసిపేట, ద్వారకాపూర్, కొత్తపల్లి, మాదారం క్లస్టర్ లో మాదారం, మాదారం శ్రీ ఇంక్లైన్, నీలాయపల్లి, నర్సాపూర్ గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీచేసే అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయనున్నారు.


రెండో విడత నామినేషన్ ప్రక్రియకు సర్వం సిద్ధం చేసున్న అధికారులు


ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పిస్తున్న సిఐ

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సిఐ

**సారంగాపూర్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే చర్యలు తప్పవని నిర్మల్ రూరల్ సీఐ ఎం కృష్ణ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా శనివారం స్వర్ణ గ్రామంలోని రైతు వేదికలో ఎన్నికల నియమావళిపై సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్‌తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణ మాట్లాడుతూ రేపటి నుండి రెండో విడత సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ మొదలవుతుందని, నిబంధనల ప్రకారం అభ్యర్థితో పాటు ఇద్దరు బలపరిచే వారికి మాత్రమే నామినేషన్ సెంటర్ లోపలకి అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోబపెడుతూ మద్యం, డబ్బు పంచినట్లయితే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. ఎన్నికల వేళ అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి అందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామం, వివిధ తండాల గ్రామస్తులు స్వర్ణ పంచాయతీ సెక్రటరీ ప్రేమలత, కానిస్టేబుల్స్ ఆకాష్, రవి, మాధవ్ పాల్గొన్నారు. అనంతరం సీఐ ఎన్నికల నేపథ్యంలో రాంసింగ్ తండా వద్ద ఏర్పాటు చేసిన అంతర రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ చేసి, అక్కడ ఉన్న పోలీస్ సిబ్బందికి తగు సూచనలు అందించారు.



## శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే

**లక్షెట్టిపేట, నవంబర్ 29, ప్రభాతవార్త**

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ హార్మోని కార్యక్రమం జరిగింది. పట్టణంలో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లక్షెట్టిపేట పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ ఉత్సవాలు జరగడం జరిగింది. ఇది సోషల్ వీక్ సామాజిక కార్యక్రమంలో భాగంగా నేడు పాఠశాలలో గ్రాండ్ సోషల్ వీక్ పేరెంట్స్ హార్మోని ప్రోగ్రాం జరిగింది. దీనికి ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్‌ని ఆహ్వానించి వారిని పిల్లలచే సన్మానించారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ అశ్విని ప్రారంభించి మాట్లాడుతూ... గ్రాండ్ పేరెంట్స్‌కి ఎలాంటి గౌరవ మర్యాదలు ఇవ్వాలో పిల్లలకు వివరించారు. సామరస్యగా ఉండాలని పిల్లలు వారి వారి తాత, అమ్మమ్మ, నానమ్మ వారికి సేవా చేస్తూ ఎంతో వారి నుంచి నైతిక విలువలు నేర్చుకోవాలని, నడుచుకోవాలని వివరించారు. అశ్విని అకాడమిక్ డీన్ సుధీర్ , ప్రైమరీ ఇన్చార్జి శైలజ, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. ఇంత ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, జోనల్ ఏజీఎం అరవింద రెడ్డి, నాగరాజు ఎంతగానో అభినందించారు.



## సిఐ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం

**సారంగాపూర్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

మండలంలో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయినగర్‌తండాలో నిర్మల్ రూరల్ సిఐ ఎం కృష్ణ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు. 45 బైక్స్, 4 ఆటోలు స్వాధీనం చేసుకొని డాక్యుమెంట్ చెక్ చేశారు. సరైన పత్రాలు లేని వాటికి జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కోడ్ పైన, రోడ్డు భద్రత పైన, సిసి కెమెరాల ప్రాముఖ్యత పైన అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్, నర్సాపూర్ ఎస్సై గణేష్, నిర్మల్ రూరల్ ఎస్సై లింబాద్రి, దిలావర్‌పూర్ ఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అడెల్లి పోచమ్మను సందర్శించిన దేవాదాయ సూపరిండెంట్

**సారంగాపూర్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

మండలంలోని సుప్రసిద్ధ దేవాలయం అడెల్లి పోచమ్మ ఆలయాన్ని వరంగల్ జిల్లా సూపరిండెంట్, ఉప కమిషనర్ గౌరీ శంకర్ ఆలయాన్ని శనివారం సందర్శించాడు. అతనికి నిర్మల్ డివిజనల్ ఆలయ అధికారి రంగు రవి కిషన్, పోచమ్మ ఆలయ కార్యనిర్వాధికారి భూమయ్య స్వాగతం పాలికారు. అనంతరం పూజారి ప్రత్యేకమైనటువంటి పూజలు నిర్వహించి అతనికి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ కార్యనిర్వాదికారి భూమయ్య అతనికి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

**నార్నూర్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. నార్నూర్ మండల కేంద్రంలో శనివారం మండల అధ్యక్షుడు లోకండె దేవ్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశానికి సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ గ్రామస్థాయి సమస్యలు, అభివృద్ధి అవసరాలను తీర్చటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రజల్లో నమ్మకం ఏర్పరచాలి. పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామాల్లో సమన్వయం పెంచుకుంటూ, అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




మహా ధర్నా పోస్టర్ విడుదల చేస్తున్న పాత్రికేయులు

## జర్నలిస్టుల మహా ధర్నా జయప్రదం చేయండి

### - జిల్లా ఉపాధ్యక్షుడు జమిల్

**సిర్పూర్ (టి), నవంబర్ 29, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో శనివారం రోజునఆర్ అండ్ బిగెస్ట్ హౌస్ వద్దటీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ జమీల్ ఆధ్వర్యంలో డిసెంబర్ 3న మహా ధర్నా పోస్టర్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం చేయడంలో విఫలమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నజీర్, పైడి సంతోష్, బి ప్రసాద్ గౌడ్, సపిల్ తదితరులు పాల్గొన్నారు .



## పదవి విరమణ సాహజమే..

**దస్తురాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

మండలంలో తహసీల్దార్‌గా విదులు నిర్వహిస్తున్న బాత్తుల విశ్వంబర్ శనివారం పదవి విరమణ చేసారు. ఈ సందర్భంగా మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో పదవి విరమణ కార్యక్రమన్ని నిర్వహించారు. పలువురు శాలువులతో సన్మానం చేసారు. తహసీల్దార్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ పదవి విరమణ అనేది సహజమే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఆసిఫాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :**

ఆసిఫాబాద్ పట్టణంలోని పలు విధుల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ లక్ష్మిరాజం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని గుండి రోడ్డు పక్కన గల రెండు ట్రాన్స్ఫార్మర్ షిఫ్టింగ్ పనుల్లో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 2 గంటలకు వరకు గుండి రోడ్, సాయి నగర్, వాసవి ఫంక్షన్, పొట్టి శ్రీరాములు చౌక్ ,అక్షరా రెస్టారెంట్ మెయిన్ రోడ్ లో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని, వినియోగదారులు దీనిని గమనించి సహకరించాలని కోరారు.



# జిల్లాలో అధ్యయనం, పరిశీలనకు అపారమైన అవకాశాలు

**- ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షి షా**

**ఆదిలాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:**



ఆదిలాబాద్ జిల్లాలో అధ్యయనం, పరిశీలనకు అపారమైన అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ శిక్షణలో భాగంగా జిల్లా పర్యటన పూర్తి చేసుకున్న ఐఆర్ఎస్, ఐఎస్ఎస్, ఐఆర్ఎంఎస్, ఐపీఓఎస్, ఐడిఎఏస్, ఐఇఎస్ అధికారుల బృందానికి నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు సమర్థవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. శిక్షణలో భాగంగా నిర్వహించిన పర్యటనలో విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, మునిసిపల్, పంచాయతీ రాజ్ సహా ప్రతి శాఖకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడం భవిష్యత్ ప్రణాళికలు, పరిపాలనా నిర్ణయాల్లో మేలైన అవగాహనను కల్పిస్తుందని పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొన్న అధికారులందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు. అంతకుముందు శిక్షణలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ, పర్యటనలో అధ్యయనం చేసిన అంశాలను, జిల్లాలోని వివిధ రంగాల పనితీరును ఆసక్తిగా గమనించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, కోఆర్డినేటర్ స్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ

**- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**

**నస్పూర్, నవంబర్ 29, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం పాత విత్తన చట్టం 1966ను మార్చి నూతన విత్తన చట్టం 2025 తీసుకురావాలనే ఆలోచనతో ప్రతిపాదించిన ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో నిర్వహించిన ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మహేష్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విత్తన చట్టం 2025 ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆదర్శ రైతులు, సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులు, విత్తన డీలర్లు, ఎఫ్.పి.ఓ. సభ్యులకు అవగాహన కల్పించి, అభిప్రాయ సేకరణ వివరాలను ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునార్ రమేష్

## బీసీల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఆసిఫాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించడాన్నీ నిరసిస్తూ బీసీల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిసి జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాడానికి పార్లమెంటు సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 30న హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించే బీసీల రాజకీయ యుద్ధభేరి కార్యక్రమానికి బీసీ జేఏసీ జిల్లా నేతలు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నియోజకవర్గ మండల బాధ్యులు, విద్యార్థి యువజన, ఉపాధ్యాయ, ఉద్యోగ, మహిళ సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల పెద్దలు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ చేసి జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, బీసీ జిల్లా రైతు అధ్యక్షులు వైరాగడే మారుతి పటేల్, నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

ఆదిలాబాద్ జిల్లా పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉన్న నేపథ్యంలో, వచ్చే సోమవారం కలెక్టరేట్లో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నంత వరకు ప్రజావాణి కార్యక్రమం చేపట్టబడదని, కోడ్ ముగిసిన వెంటనే ప్రజావాణిని తిరిగి యథావిధిగా పునఃప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## కాగజ్నగర్లో కోటి రూపాయల వ్యయంతో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తాం

**- 2030లో కామన్వెల్త్ క్రీడలు భారతదేశంలో జరగడం మనందరికీ గర్వకారణం**

**- సిర్పూర్ శాసన సభ్యుడు డా.పాల్వాయి హరీష్ బాబు**

**కాగజ్నగర్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

2030లో కామన్వెల్త్ క్రీడలు భారతదేశంలో జరగడం మనందరికీ గర్వకారణమని సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు శనివారం పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్లో స్పోర్ట్స్ వీక్ 2025 ముగింపు ఉత్సవం సందర్భంగా క్రీడా జెండాను అవనతం చేసి క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2030 సంవత్సరంలో కామన్వెల్త్ క్రీడలు భారతదేశంలో జరగడం మనందరికీ గర్వకారణం అని, రాబోయే 5 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం క్రీడా వ్యవస్థ బలోపేతానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయనున్నదని తెలిపారు. కాగజ్నగర్ పట్టణంలోని ఆదర్శనగర్ ప్రాంతంలో కోటి రూపాయల వ్యయంతో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు, క్రీడాకారులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్ ప్రిన్సిపాల్, మేనేజర్, మాజీ కౌన్సిలర్ బాల్క శ్యామ్, ప్రసాద్, యోగి, శంకర్, శామ్యూల్, పాఠశాల ఉపాధ్యాయులు, పీటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## రాత్రి వేళ పశువుకు ప్రాణం పోసిన వైద్యుడు

**సారంగాపూర్, నవంబర్ 29, ప్రభాతవార్త:**



ఎద్దుకు శస్త్రచికిత్స చేస్తున్న పశువైద్యుడు నందకుమార్

క్వొట్ల(బి) గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ అట్ల మైపాల్ రెడ్డి ఇంటి ఎద్దు పత్తి చేనులో పశుగ్రాసంతో పాటు పాము కూసం తినడంతో అకస్మాత్తుగా అస్వస్థతకు లోనైంది. పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పశువైద్య అధికారి నందకుమార్కు సమాచారం ఆదించారు. రాత్రి 9:30 గంటలకు సమాచారం అందుకున్న నందకుమార్ క్షణాల్లో గ్రామానికి చేరుకొని పశువును పరిశీలించారు. ఎద్దు తీవ్రంగా విష ప్రభావంలో ఉందని గుర్తించిన ఆయన శస్త్రచికిత్స తప్ప ఇతర మార్గం లేదని చెప్పారు. కుటుంబ సభ్యులు సమ్మతిస్తే వెంటనే ఆపరేషన్ ప్రారంభిస్తానని తెలిపారు. అనుమతి పొందిన వెంటనే రాత్రిపూటనే అత్యవసర శస్త్రచికిత్స చేపట్టి ఎద్దు ప్రాణాలను రక్షి ంచారు. ప్రమాదకర పరిస్థితిలో కూడా సందేహం లేకుండా వచ్చి సేవ చేసిన నందకుమార్పై గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. మాజీ ఎంపీపీ మైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే స్పందించి పశువుకు ప్రాణం పోయకుండా కాపాడడం ఎంతో అదృష్టకరమని, ఈ సేవ పశుపోషకులకు పెద్ద భరోసా," అని అభినందించారు. గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేస్తూ రాత్రివేళైనా వచ్చి పశువును చూసిన సేవ మరచిపోలేనిది," అని పేర్కొన్నారు.



## వృద్ధాశ్రమానికి నేతాజీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల చేయూత

**సారంగాపూర్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

మండలంలోని కౌట్ల (బి) గ్రామంలోని నేతాజీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంతో ఉదార స్వభావంతో శ్రీ సాయి అనాథ వృద్ధాశ్రమం నస్పూర్ మంచిర్యాల జిల్లా వారికి 6700 ఆర్థిక సహాయంగా అందజేశారు. విద్యార్థులు, వృద్ధులకు సహాయం చేయాలనే సంకల్పంతో గ్రామంలో పలువురి దగ్గరికి వెళ్లి పోటీపడి విరాళాలు సేకరించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు బంగారు, వెండి పథకాలను అందజేసి విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. పిల్లలో ఇంత సేవ దృక్పథం ఉండడం గొప్ప విషయమని భవిష్యత్లో వాళ్ళు ఇలాంటి మరెన్నో సహాయ కార్యక్రమాల్లో పాల్గొనడానికి తోడ్పాటును అందిస్తాయి. సేవ దృక్పథం పెంపోందిచడానికి సహకరించి గురువులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాధానోపద్యాయులు గంగాధర్, శ్రీ సాయి అనాథ వృద్ధాశ్రమ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మెల్ ఉపాధ్యాయురాలికి అపూర్వ గౌరవం

**రచయిత్రి కావాలన్న కళను నెరవేర్చిన పూర్వ విద్యార్థులు - వైభవంగా రూట్స్ ఆఫ్ జాయ్ పుస్తక విష్కరణ వేడుకలు**

**మందమర్రి నవంబర్ 29, ప్రభాతవార్త**

కార్మెల్ ఉన్నత పాఠశాలలో 22 సంవత్సరాలు ఉపాధ్యాయురాలుగా సేవలు అందించి వేలాది మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన ఓఎం మేరీ రాసిన అక్షర పదాలను పుస్తకంగా ఆవిష్కరించి రచయిత్రి కావాలి అనుకున్న ఆమె చిరకాల స్వప్నాన్ని నెరవేర్చేందుకు పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో కార్మెల్ అకాడమీ వేదికగా మారింది. మందమర్రి పట్టణం కార్మెల్ అకాడమీలో 1994 సంవత్సరంలో విద్యను అభ్యసించిన కాంచనపల్లి రజిత, 1993 బ్యాచ్‌కు చెందిన బస్వపత్రుని మోహన్, 1998 విద్యా సంవత్సరానికి చెందిన నల్లాల వినయ్ రాజేంద్రప్రసాదు 1999 బ్యాచ్ విద్యార్థి వినయ్ 1996 బ్యాచ్ ఒరిజో కంపెనీ అనిల్ కుమార్ మహేష్ 1994 బ్యాచ్ విశ్వాస్ ట్రస్ట్ కళ్యాణ్‌తో పాటు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఓఎం మేరీ రచించిన రూట్స్ ఆఫ్ జాయ్ పుస్తక ఆవిష్కరణ



కార్యక్రమానికి అకాడమీ ఫాదర్ జీవిఆర్ రెక్స్, థామస్ నిలయాని, జోసఫ్ కున్నత్, పూర్వ ఉపాధ్యాయులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓఎం మేరీ మాట్లాడుతూ రెండు సంవత్సరాలు రచించిన కథను పుస్తక రూపంలో అచ్చు వేయాలని పూర్వ విద్యార్థురాలు రజితకు తెలుపగా, మోహన్, వినయ్ రాజేంద్రప్రసాద్ ల సహకారంతో 300 పుస్తకాలు అచ్చు అయ్యాయని తెలిపారు. ఈ పుస్తకంలో కుటుంబ విలువలను, ప్రేమ అభిమానాలను తెలియజేస్తూ 12 అధ్యాయాలుగా విభజించి జీవితంలో ఆనందానికి మూలాలు కుటుంబం నుండి లభిస్తాయనే ముఖ్య అంశంతో పొందుపరిచినట్టు ఆమె వెల్లడించారు. ఉమ్మడి కుటుంబంలో పెరిగిన పిల్లలు తల్లిదండ్రుల పట్ల ప్రేమ గౌరవాలు ప్రదర్శిస్తూ, భావ స్వేచ్ఛ కలిగి, సంస్కృుతిఈ సంప్రదాయాలు, పద్ధతులు నేర్చుకుంటూ ఉత్తమ బాటల వెంట ప్రయాణాలు కొనసాగించి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుత సమాజంలో ఉమ్మడి కుటుంబాలు వద్దనుకుని వేరుగా ఉంటున్న తల్లిదండ్రులకు పిల్లల మధ్య పరస్పర అవగాహన కరువై మొబైల్ ఫోన్లకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కుటుంబం బాగుంటే సమాజంతో పాటు దేశం, ప్రపంచం బాగుంటుందని వివరించారు. ప్రతి కుటుంబంలో వృద్ధులతో కలిసి ఉంటే వారు అందించే అవగాహనతో ఆదర్శ కుటుంబంగా నిలుస్తారని వెల్లడించారు. ఈ పుస్తక ఆవిష్కరణలో 200 మంది పైచిలుకు పూర్వ విద్యార్థులు పాల్గొనగా, ఈ పుస్తక ఆవిష్కరణ విజయవంతానికి సహాయ సహకారాలు అందించిన కార్మెల్ అకాడమీ ఫాదర్ జెవిఆర్ రెక్స్ కు పూర్వ విద్యార్థుల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పులిమడుగు పోలింగ్ బూత్‌లపై డీసీపీ ఫోకస్

**- శాంతియుత ఎన్నికలకు సిద్ధం**

**రామకృష్ణాపూర్, నవంబర్ 29, ప్రభాతవార్త**




స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపీఎస్ శనివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమడుగు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఆయన, ఎన్నికలు సజావుగా జరగేందుకు పోలీసులు చేపట్టనున్న బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. బూత్‌ల్లో లైటింగ్, విద్యుత్ సరఫరా, ప్రహరి గోడలు, బూత్ చుట్టుపక్కల ప్రాంతాలను స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు జారీ చేశారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడిన డీసీపీ, ప్రతి ఓటరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల సమయంలో యువత ఎలాంటి గొడవలకు పాల్పడకూడదని సూచించారు. ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమరి సీఐ శశిధర్‌రెడ్డికి ఆదేశాలు ఇచ్చారు. ఈ పరిశీలనలో ఏసీపీ రవికుమార్, సీఐ శశిధర్‌రెడ్డి, రామకృష్ణాపూర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

**- మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

**లక్షెట్టిపేట, నవంబర్ 29, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఐబీ గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల గ్రామాలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించి, 61 గ్రామాల సర్పంచ్ అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ నా ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వైద్యపరమైన సహాయ సహకారాలు అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి విషయంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో మంచిర్యాల నియోజకవర్గం ఉండేలా ముందుకు సాగుతున్నాం అభివృద్ధి ఆకాంక్షించే ప్రజలారా రానున్న సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అందరిని గెలిపించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలుద్దామని మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎండి. ఆరిఫ్, మండల అధ్యక్షుడు రమేష్, నాయకులు చల్ల నాగభూషణం, పూర్ణచంద్రరావు, మూడు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# బలవంతపు చేరికలు మానుకోవాలి

**- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్**

**నేరడిగొండ, నవంబర్ 29, ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను బలవంతంగా పార్టీలో చేర్చుకోవడం మానుకోవాలని అధికారం దుర్వినియోగం చేస్తే సహించేది లేదని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ హెచ్చరించారు. శనివారం నాగమల్యాల్ మాజీ సర్పంచ్ భీముడు, నారాయణ, గ్రామ పటేళ్ల గంగారాం, తోట గంగాధర్ లను కాంగ్రెస్ పార్టీలో బలవంతంగా చేర్చుకున్నారని మాజీ సర్పంచ్ భీముడు తెలిపారు. మేము ఎప్పుడు బీఆర్ఎస్ పార్టీకి కట్టుబడి ఉంటామని తేల్చి చెప్పారు. మాకు బలవంతంగా కాంగ్రెస్ కండువాలు కప్పారని తెలిపారు. ఇప్పుడు తిరిగి తాము ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సమక్షంలో తన నివాసంలో గులాబీ కండువాలు కప్పుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమిని ఒప్పుకుంటూ బీఆర్ఎస్ పార్టీ తాజామాజీ సర్పంచులను, గ్రామ పటేళ్లను బలవంతంగా పార్టీలో చేరికలు చేసుకుంటుందని విమర్శించారు. అధికారం ఉంది కదా అని మా నాయకులను బలవంతంగా పార్టీలో చేర్చుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, ఉప సర్పంచ్ దేవేందర్రెడ్డి, అనిల్ యాదవ్, రాథోడ్ సురెందర్, సోమేశ్, ఆత్మారాం, కైలాష్, ఇందల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సఖి కేంద్రాల సేవలపై మహిళలకు అవగాహన

**బజార్‌హత్నూర్, నవంబర్ 29, ప్రభాతవార్త:**

పిప్రి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళలపై హింసల గురించి అవగాహన కల్పించారు. సఖి కేంద్రం నిర్వాహకురాలు లావణ్య మాట్లాడుతూ మహిళలు స్వీయ రక్షణ, హక్కుల పట్ల, చైతన్యం కలిగి ఉండాలని, సమస్య ఎదురైనప్పుడు, తగిన మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. మహిళలు బాలికలపై హింసను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుండాలని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకూడదని పేర్కొన్నారు. గృహహింస, ఫోక్సో, బాల్యవివాహాల నిరోధక చట్టం ఇలా చట్టాల గురించి కూడా అందరికీ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఉద్యోగ విషయంలో, సోషల్ మీడియాలో తప్పుడు ఫోటోలు సృష్టించడం లాంటి వేధింపులు జరిగినట్లయితే ధైర్యంగా మహిళలు చర్యలు తీసుకోవడానికి ముందుకు రావాలని అన్నారు. సఖీ కేంద్రాలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని ఉచితంగా కౌన్సిలింగ్, పోలీస్ సహాయం, న్యాయ సేవలు, వైద్య సేవలు, తాత్కాలిక వసతి సైతం మహిళలు బాలికలకు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యవసర సమయాల్లో మహిళలు 181కు కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేసే అవకాశం ఉంటుందన్నారు. పిల్లల కోసం 1098 నంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

